క్లుప్తంగా

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ నాయకులు

మిర్యాలగూడ: రూ.500కే వంట గ్యాస్ సిలిండర్‌తో పాటు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాలను ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహిళలతో కలిసి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వంద రోజుల్లోనే ఆరు గ్యారంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. తెలంగాణలో పదేళ్ల తర్వాత ప్రజాపాలన ప్రారంభమైందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

బీజేహెచ్‌పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రామచంద్రు



వేములపల్లి: బుడిగ జంగం హక్కుల పోరాట సమితి(బీజేహెచ్‌పీఎస్) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వేములపల్లి మండలంలోని కామేపల్లి గ్రామానికి చెందిన నిడుగొండ రామచంద్రు నియమితులయ్యారు. బుధవారం హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో బీజేహెచ్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు సిరిగిరి మన్నెం, చైర్మన్ గగనం శ్రీనివాసులు చేతులమీదుగా రామచంద్రు నియామక పత్రం అందుకున్నారు.

ఆడపిల్లల చదువు సమాజానికి వెలుగు

మాడుగులపల్లి: ఆడపిల్లల చదువు సమాజానికి వెలుగునిస్తుందని సీడీపీఓ చంద్రకళ అన్నారు. బేటీ బచావో–బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా మాడుగులపల్లి మండల కేంద్రంలోని నవోదయ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం సామాజిక రుగ్మతులపై ఆమె అవగాహన కల్పించారు. విద్యార్థినులు ఆత్మస్థైర్యంతో చదివి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని సూచించారు. బాల్య వివాహాలు అనర్థదాయకమని, 21 ఏళ్లు నిండిన తర్వాతే వివాహం చేసుకోవాలన్నారు. ఎవరైనా బాలల హక్కులకు విఘాతం కలిగిస్తే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, 101 నంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు నాగమణి, రజిని, హెచ్‌ఎం నర్సిరెడ్డి, కరస్పాండెంట్ రేణుక, అంగన్‌వాడీ టీచర్లు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

నేడు తిమ్మాపురం పీఏసీఎస్ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం

చందంపేట: తిమ్మాపురం పీఏసీఎస్ చైర్మన్ ముక్కమల చినబాలయ్యపై గురువారం అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టనున్నట్లు పీఏసీఎస్ సీఈఓ రాజు తెలిపారు. బీఆర్‌ఎస్‌కి పూర్తి సంఖ్యా బలం 9 మంది డైరెక్టర్లు ఉండగా దేవరకొండ ఎమ్మెల్యేగా నేనావత్ బాలునాయక్ గెలవడంతో బీఆర్‌ఎస్‌కి చెందిన 8 మంది డైరెక్టర్లతో ఈ నెల 7న నల్లగొండ జిల్లా సహకార సంఘం అధికారి కిరణ్‌కుమార్‌కు అవిశ్వాస తీర్మానం అందజేశారు. దీంతో గురువారం అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టనున్నారు. బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన ఐదుగురు డైరెక్టర్లను చైర్మన్ పదవి ఆశిస్తున్న కొండ్ర శ్రీశైలంయాదవ్ క్యాంపునకు తరలించారు. వారిని నేరుగా అవిశ్వాస తీర్మానానికి తరలించనున్నారు.

అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవు

త్రిపురారం: ఉపాధి హామీ పనుల్లో అక్రమాలకు పాల్పడిగే కఠిన చర్యలు తప్పవని డీఆర్‌డీఓ నాగిరెడ్డి అన్నారు. బుధవారం త్రిపురారం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట 13వ విడత ఉపాధి హామీ పనులకు సంబంధించి సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడాదిగా 32 గ్రామ పంచాయతీలలో జరిగిన పనులపై తనిఖీ నిర్వహించారు. మస్టర్లు, రికార్డులు సరిగా లేని కారణంగా టీఏలు, కంప్యూటర్ ఆపరేటర్లు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్ల నుంచి రూ.43,700 రికవరీకి ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సత్యప్రభ, అంబుడ్స్‌మెన్ మహమ్మద్ గౌరి, చకిలం వేణుగోపాల్, ఏపీడీ నర్సింహారావు, ఏపీఓ శ్యామల, ఇన్‌చార్జి ఎంపీఓ కొడిరెక్క రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

మిర్యాలగూడ అర్బన్: రోబోకలాం టెక్నాలజీస్ సంస్థ ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణంలో ఇవ్వనున్న ఉచిత ట్రెనింగ్‌ను ఐటీ రంగ ఔత్సాహికులు సద్వినియోగం చేసుకోవాలని డీఎస్పీ రాజశేఖరరాజు అన్నారు. ఈ ట్రెనింగ్‌కు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను బుధవారం డీఎస్పీ కార్యాలయంలో ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఇలాంటి జాబ్ ఓరియంటెడ్ ట్రెనింగ్‌ల ద్వారా స్కిల్స్‌ను పెంచుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు మహ్మద్ సాజిద్, ప్రసన్నకుమార్, రమేష్, నేమత్ తదితరులున్నారు.

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

మిర్యాలగూడ: పట్టణంలోని హౌసింగ్‌బోర్డులో గల చైతన్య హైస్కూల్‌లో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ప్రాజెక్టులను పాఠశాల కరస్పాండెంట్ రెడబోతు నర్సిరెడ్డి పరిశీలించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రెడబోతు జయంతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ టౌన్: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ఎగ్జిబిట్లను ప్రధానోపాధ్యాయుడు ధర్మానాయక్, ఉపాధ్యాయులు తిలకించారు. కార్యక్రమంలో పరశురాములు, నర్సిరెడ్డి, కృష్ణకాంత్, గోపికృష్ణ, తావుర్య తదితరులున్నారు. అదేవిధంగా పట్టణంలోని ఆదిత్య పాఠశాలలో సీవీ రామన్ చిత్రపటానికి పాఠశాల కరస్పాండెంట్ మారుతి అమరేందర్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బంటు నాగరాజు, వైస్ ప్రిన్సిపాల్ కట్టా అనిత, విద్యార్థులు పాల్గొన్నారు. భారత్ హైస్కూల్‌లో కూడా జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.

సమాజ అభివృద్ధికి సైన్స్ దోహదం..

మిర్యాలగూడ అర్బన్: సమాజ అభివృద్ధికి సైన్స్ ఎంతగానో దోహదం చేస్తుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డీకాలనీలో గల డౌహిల్ హైస్కూల్‌లో నిర్వహించిన జాతీయ సైన్స్ దినోత్సవంలో ఆయన పాల్గొని విద్యార్థులు ప్రదర్శించిన ఎగ్జిబిట్లను తిలకించారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ శేఖర్‌రెడ్డి, డౌహిల్ హైస్కూల్ కరస్పాండెంట్ సాయి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ శ్రీకాంత్ బాబు, పారిశ్రామికవేత్త గుడిపాటి నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..

మిర్యాలగూడ పట్టణంలోని కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ భిక్షమయ్య సీవీ రామన్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు నర్సింగ్ కోటయ్య, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేములపల్లిలో..

వేములపల్లి: మండలంలోని రావులపెంట జెడ్పీహెచ్‌ఎస్‌లో ప్రధానోపాధ్యాయుడు లక్ష్మణ్‌నాయక్ సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీచర్లు పాల్గొన్నారు.

డిండి మండలంలో..

డిండి: మండల పరిధిలోని చెర్కుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీవీ రామన్ చిత్రపటానికి నివాళులర్పించారు. విద్యార్థులు సైన్స్ ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాంరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చింతపల్లిలో..

చింతపల్లి: మండల కేంద్రంతో పాటు కుర్మేడు, మాల్ వెంకటేశ్వరనగర్‌లోని ప్రైవేట్ పాఠశాలల్లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సైన్స్ ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లిలో..

కొండమల్లేపల్లి: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన ఎగ్జిబిట్లను ఎంపీడీఓ రాంరెడ్డి తిలకించారు. అదేవిధంగా మండల కేంద్రంలోని రెయిన్‌బో పాఠశాలలో విద్యార్థుల ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. ఆయా కార్యక్రమాల్లో జెడ్పీహెచ్‌ఎస్ చెట్లపల్లి శ్రీనివాసులు, రెయిన్‌బో పాఠశాల కరస్పాండెంట్ ఆనంద్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



పెద్దవూర ఆశ్రమ పాఠశాలలో సైన్స్ ప్రయోగాలు చేసి చూపిస్తున్న హెచ్‌ఎం బాలోజీ



మిర్యాలగూడ అర్బన్: డౌహిల్ హైస్కూల్‌లో విద్యార్థులకు నమస్కరిస్తున్న ఎమ్మెల్యే బీఎల్‌ఆర్



వేములపల్లి: రావులపెంట జెడ్పీహెచ్‌ఎస్‌లో నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



హాలియా: చల్మారెడ్డిగూడెం పాఠశాలలో బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు

శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి..

తిరుమలగిరి(నాగార్జునసాగర్): విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని తిరుమలగిరి(సాగర్) మండలంలోని అల్వాల ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాపోలు పరమేష్ అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా పాఠశాలలో సీవీ రామన్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం సైన్స్‌పై నిర్వహించిన క్విజ్ పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సైన్స్ జీవితంలో భాగమే

త్రిపురారం: ప్రతిఒక్కరి జీవితంలో సైన్స్ అనేది భాగమేనని త్రిపురారం ఎస్ఐ వీరశేఖర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో నిర్వహించిన జాతీయ సైన్స్ దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు రూపొందించిన సైన్స్ ప్రాజెక్ట్‌లను ఎస్ఐ తిలకించారు.

పెద్దవూరలో..

పెద్దవూర: మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్, ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో బుధవారం సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సైన్స్ ఉపాధ్యాయులు నిత్య జీవితంలో సైన్స్ ఆవశ్యకతను ప్రయోగాల ద్వారా వివరించారు. అనంతరం సైన్స్ ఉపాధ్యాయులను శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు తరి రాము, డి.బాలోజీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హాలియాలో..

హాలియా: పట్టణంలోని లక్ష్యా ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఫేర్‌ను ఎస్ఐ సతీష్‌రెడ్డి ప్రారంభించి విద్యార్థులు తయారు చేసిన ఎగ్జిబిట్లను పరిశీలించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అదేవిధంగా స్థానిక న్యూకిడ్స్ పాఠశాల, టైం స్కూల్, అనుముల మండలంలోని చల్మారెడ్డిగూడెం ఉన్నత పాఠశాలల్లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో న్యూకిడ్స్ పాఠశాల డైరెక్టర్ మనాది రవీందర్, ప్రధానోపాధ్యాయుడు దాసా వెంకన్న, లక్ష్యా పాఠశాల చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, డైరెక్టర్లు సతీష్, విజయభాస్కర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ అనుముల శ్రీనివాస్, టైం స్కూల్ ప్రధానోపాధ్యాయుడు కత్తి కోటిరెడ్డి, డైరెక్టర్ మందా నరేందర్‌రెడ్డి, చల్మారెడ్డిగూడెం పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గుర్రంపోడులో..

గుర్రంపోడు: మండలంలోని పిట్టలగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సీవీ రామన్ చిత్రపటానికి ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం మంజుల, టీచర్లు పాల్గొన్నారు.

అడవిదేవులపల్లిలో..

అడవిదేవులపల్లి: మండలంలోని మొల్కచర్ల ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన జాతీయ సైన్స్ దినోత్సవంలో విద్యార్థులు వివిధ ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్రామ్‌నాయక్ మాట్లాడుతూ.. ప్రతి రోజు ఉదయం 8గంటల నుంచి 9:30గంటల వరకు గణితం, సైన్స్ సబ్జెక్టులపై అదనపు తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు.



మిర్యాలగూడ: సైన్స్ ప్రాజెక్టులను పరిశీలిస్తున్న కరస్పాండెంట్ నర్సిరెడ్డి



డిండి: చెర్కుపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో డ్యామ్ మోడల్‌ను చూపిస్తున్న విద్యార్థిని



కొండమల్లేపల్లి: జెడ్పీహెచ్‌ఎస్‌లో సీవీ రామన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



తిరుమలగిరి: అల్వాల పాఠశాలలో సీవీ రామన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



అడవిదేవులపల్లి: మొల్కచర్ల ప్రాథమికోన్నత పాఠశాలలో ఎగ్జిబిట్లను ప్రదర్శిస్తున్న విద్యార్థులు



గుర్రంపోడు: పిట్టలగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో..

చలకుర్తికి పూర్వ వైభవం తీసుకొస్తా



మృతిచెందిన కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

పెద్దవూర: గతంలో నియోజకవర్గ కేంద్రమైన చలకుర్తి గ్రామానికి పూర్వ వైభవం తీసుకొస్తానని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. బుధవారం పెద్దవూర మండలంలోని చలకుర్తి గ్రామంలో రూ.20 లక్షల ఎస్‌డీఎఫ్ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఇప్పటికే నాలుగింటిని అమలు చేశామని, త్వరలోనే మిగిలినవి కూడా అమలు చేస్తామని అన్నారు. చలకుర్తిలో గతంలో రెండు హాస్టళ్లు ఉండేవని, మౌలిక వసతులు లేక గత ప్రభుత్వ హయాంలో వాటిని పెద్దవూరకు తరలించారని, దీంతో నిరుపేద విద్యార్థులు హాస్టల్ వసతి లేక మధ్యలోనే చదువులు ఆపేస్తున్నట్లు గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, హాస్టల్ భవనానికి నిధులు మంజూరు చేయించి మరమ్మతులు చేపట్టి త్వరలో ఇక్కడికి తీసుకువస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కాంగ్రెస్ సభ్యత్వం ఉండి ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కాంగ్రెస్ కార్యకర్త కలకొండ శివ కుటుంబ సభ్యులకు రూ.2లక్షల చెక్కు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రమావత్ శంకర్‌నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ గోదాల నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ లలితవెంకట్‌రెడ్డి, నాయకులు బైకాని లక్ష్మయ్య, పిల్లి శంకర్, పగడాల నాగరాజు, సల్లా హన్మంతరెడ్డి, సుధాకర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, గిరిబాబు, శ్రీనివాస్, రంగారెడ్డి, నరేందర్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతోనే సుస్థిర పాలన సాధ్యం



మాట్లాడుతున్న సిర్పూర్ కాగజ్‌నగర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు

హాలియా: బీజేపీతోనే దేశంలో సుస్థిర పాలన సాధ్యమని సిర్పూర్ కాగజ్‌నగర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు అన్నారు. బుధవారం హాలియా ప్రధాన సెంటర్‌లో ఏర్పాటు చేసిన విజయసంకల్ప యాత్రలో ఆయన పాల్గొని మాట్లాడారు. మోదీని ముచ్చటగా మూడోసారి ప్రధానిని చేయడానికి దేశ ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ప్రపంచ దేశాలన్నీ భారత్ వైపే చూస్తున్నాయని, భారత్‌ను విశ్వగురువుగా చూపించడమే మోదీ ప్రయత్నమన్నారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో కనిపిస్తున్న జాతీయ రహదారులు, వెలుగుతున్న లైట్లు, 5 కేజీల బియ్యం, ఉపాధి హామీ పనులు, సిమెంట్ రోడ్లు కేంద్ర ప్రభుత్వ నేతృత్వంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నూకల నర్సింహారెడ్డి, కంకనాల శ్రీధర్‌రెడ్డి, గోలి మధుసూదన్‌రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్, నాయకులు కంకనాల నివేదితారెడ్డి, కొంపెల్లి శ్రీనివాస్ యాదవ్, మన్నెం రంజిత్ యాదవ్, చెన్ను వెంకటనారాయణరెడ్డి తదితరులు ఉన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ: మండల పరిధిలోని తెలుగుపల్లిలో రూ.10లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు బుధవారం ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేవరకొండ నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషిచేస్తానని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నల్లగాసు జాన్‌యాదవ్, ముక్కమల వెంకటయ్య, శిరందాసు కృష్ణయ్య, జాలె నర్సింహారెడ్డి, కొర్ర రాంసింగ్, రుక్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలి



మాట్లాడుతున్న సీపీఐ జాతీయ సమితి సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి

దేవరకొండ: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఐ జాతీయ సమితి సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం దేవరకొండలో ఏర్పాటు చేసిన సీపీఐ నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ఎన్నికల వాగ్దానాలను అమలు చేయడంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. గడిచిన పదేళ్లలో ఎన్నికలకు ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని మోదీ ప్రభుత్వం అమలు చేయలేకపోయిందని విమర్శించారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పల్లా నర్సింహారెడ్డి, ఉజ్జిని యాదగిరిరావు, పల్లా దేవేందర్‌రెడ్డి, ఎండీ మైనొద్దీన్, తూం బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

బాలికల హక్కులను పరిరక్షించాలి

హాలియా: బాలికల హక్కులను పరిరక్షించేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని అనుముల ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ గంధం పద్మావతి అన్నారు. అనుముల ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో బుధవారం హాలియాలో నిర్వహించిన పోషన్ పక్వాడా, బేటీ బచావో–బేటీ పడావో కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఆడపిల్లలకు చిన్న వయసులో పెళ్లిళ్లు చేయడం ద్వారా వారి జీవితాలు నాశనమవుతున్నాయన్నారు. లింగ వివక్షత చూపడం వలన అత్యాచారాలు, అరాచకాలు జరుగుతున్నాయని, వీటిని అరికట్టాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. ఆపద సమయంలో ప్రతి ఆడబిడ్డ ప్రభుత్వం ఇచ్చిన హెల్ప్‌లైన్ నంబర్లను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రమాదేవి, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

టైలరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



హాలియాలో ర్యాలీ నిర్వహిస్తున్న టైలరింగ్ కార్మికులు



మిర్యాలగూడ టౌన్: మహిళా టైలర్లను సన్మానిస్తున్న విశ్వాస పరిచర్య ప్రార్థనా బృందం

హాలియా: టైలరింగ్ కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని హాలియా టైలర్స్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అయిటిపాముల శ్రీనివాస్ అన్నారు. ది హాలియా టైలరింగ్ అసోసియేషన్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం టైలర్స్ డేను హాలియా పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హాలియా టైలరింగ్ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ కట్టుమిషన్ సృష్టికర్త విలియం హావెల్స్ చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. హాలియాలో టైలరింగ్ కార్మికుల ఫెడరేషన్ ఏర్పాటు చేయాలని, 50 సంవత్సరాలు దాటిన టైలరింగ్ కార్మికులకు పెన్షన్ ఇవ్వాలని, టైలర్ షాపులకు ఉచితంగా కరెంట్ అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టైలరింగ్ సెక్రటరీ మునని యాదగిరి, సహాయ కార్యదర్శి రాము, కోశాధికారి శ్రీనివాసాచారి, గౌరవ అధ్యక్షుడు కొంగరి రవి, గడ్డం రమణయ్య, ముఖ్య సలహాదారు ఆదిమూల ఆంజనేయులు, సభ్యులు తదితరులు ఉన్నారు.

మిర్యాలగూడలో టైలర్స్ డే వేడుకలు

మిర్యాలగూడ టౌన్: పట్టణంలోని బాపూజీనగర్‌లో గల టైలర్ సెంటర్‌లో బుధవారం విశ్వాస పరిచర్య ప్రార్థనా బృందం, స్త్రీ సమాజ కూడిక ఆధ్వర్యంలో టైలర్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. అంతకుముందు మహిళా టైలర్లను ఘనంగా సత్కరించారు. కార్యక్రమకంలో పాస్టర్ ధీరావత్ హన్యానాయక్, సీనియర్ టైలర్ ధీరావత్ రమాబాయి, సరిత, దివ్య తదితరులున్నారు.

అడవిదేవులపల్లిలో..

అడవిదేవులపల్లి: టైలర్స్ డే సందర్భంగా మండల కేంద్రంలో బుధవారం టైలర్స్ ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమంలో ఎస్‌కే బాబావలీ, ఖాసీం, బొమ్మకంటి కోటి, పసుపులేటి సైదయ్య తదితరులున్నారు.

ఈవీఎంలపై అవగాహన

నిడమనూరు: నిడమనూరు తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం కార్యాలయానికి వచ్చే వారికి అధికారులు ఈవీఎంలో ఓటు వేసే విధానంపై అవగాహన కల్పించారు. త్వరలో లోక్‌సభ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఈ కార్యక్రమం చేపట్టినట్లు డిప్యూటీ తహసీల్దార్ రషీద్, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ మల్లికార్జున్ పేర్కొన్నారు.



ఈవీఎంలో ఓటు వేస్తున్న ప్రజలు

ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం

● పలువురు విద్యార్థులు ఆలస్యంగా రావడంతో అనుమతి నిరాకరణ

హాలియా: ఇంటర్మీడియట్ పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. నిడమనూరు, హాలియా మండలాల్లోని ఇంటర్ విద్యార్థులకు హాలియా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మొదటి రోజు ఇంటర్ మొదటి సంవత్సరం తెలుగు, సంస్కృతం పరీక్షకు 396 మంది విద్యార్థులకు గాను 352 మంది హాజరు కాగా 44 మంది గైర్హాజరైనట్లు పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ జాకీర్ హుస్సేన్ తెలిపారు. కాగా ముగ్గురు విద్యార్థులు ఐదు నిమిషాలు ఆలస్యంగా పరీక్షా కేంద్రానికి రావడంతో వారిని అధికారులు పరీక్షా కేంద్రంలోకి అనుమతించలేదు. దీంతో చేసేదేమీ లేక విద్యార్థులు తిరిగి ఇంటికి వెళ్లిపోయారు.

మిర్యాలగూడలో ముగ్గురు వెనక్కి..

మిర్యాలగూడ: ఆలస్యంగా వచ్చిన కారణంగా బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్ష రాసేందుకు వచ్చిన ఇద్దరు విద్యార్థులు, ఒక విద్యార్థినిని పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ వెంకటరమణ వెనక్కి పంపించారు. పరీక్ష ప్రారంభమైన పది నిమిషాల తర్వాత వారు పరీక్షా కేంద్రానికి రావడంతో ప్రభుత్వం విధించిన నిమిషం నిబంధన మేరకు వారిని పరీక్ష రాసేందుకు అనుమతించలేదని చీఫ్ సూపరింటెండెంట్ తెలిపారు.

సాగర్‌లో ఐదుగురికి అనుమతి నిరాకరణ..

నాగార్జునసాగర్: నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని హిల్‌కాలనీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో బుధవారం ఇంటర్ ప్రథమ సంవత్సరం తెలుగు పరీక్షకు 409 మంది విద్యార్థులు హాజరు కాగా 24 మంది గైర్హాజరయ్యారు. వీరిలో ఐదుగురు విద్యార్థులు 10 నిమిషాలు ఆలస్యంగా పరీక్ష కేంద్రం వద్దకు రాగా వారిని అధికారులు లోనికి అనుమతించలేదు.



మిర్యాలగూడ: ఆలస్యంగా వచ్చిన విద్యార్థులను వెనక్కి పంపిస్తున్న అధికారులు

చింతపల్లిలో..

చింతపల్లి: మండల కేంద్రంలోని అలూకా జైహింద్ రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఇంటర్ మొదటి సంవత్సరం తెలుగు పరీక్షకు 190 మంది విద్యార్థులకు గాను 8 మంది గైర్హాజరయ్యారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉందని ఎస్ఐ యాదయ్య పేర్కొన్నారు.

కొండమల్లేపల్లిలో...

కొండమల్లేపల్లి: మండల కేంద్రంలోని ఎస్సీ గురుకుల కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం తెలుగు పరీక్షకు 266 మంది విద్యార్థులకు గాను 240 మంది హాజరైనట్లు పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ రమణకుమారి తెలిపారు. అదేవిధంగా క్రాంతి జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రంలో 193 మంది విద్యార్థులకు గాను 192 మంది హాజరైనట్లు పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ వాసిరాం తెలిపారు. కొండమల్లేపల్లిలోని ఇంటర్ పరీక్ష కేంద్రాలను ఎస్ఐ రామ్మూర్తి పరిశీలించారు.

డిండి మండలంలో..

డిండి: మండల కేంద్రంలోని దొంతినేని నరసింహారావు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో బుధవారం ఇంటర్ మొదటి సంవత్సరం తెలుగు పరీక్షకు 348 మంది విద్యార్థులకు గాను 327 మంది హాజరయ్యారు. 21 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ నరసింహ తెలిపారు.

సంక్షిప్త సమాచారం

రెండు డీసీఎంలు ఢీ.. డ్రైవర్‌కు గాయాలు

కొండమల్లేపల్లి: ముందు వెళ్తున్న డీసీఎంను వెనక నుంచి మరో డీసీఎం ఢీకొట్టింది. ఈ ఘటన కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలోని సాగర్ రోడ్డులో బుధవారం జరిగింది. వివరాలు.. మిర్యాలగూడ నుంచి జడ్చర్ల వైపు వెళ్తున్న డీసీఎం సడన్ బ్రేక్ వేయడంతో వెనుక నుంచి వస్తున్న మరో డీసీఎం ఢీకొట్టింది. ఈ ఘటనలో వెనుక డీసీఎం డ్రైవర్ శివరాంరెడ్డికి స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని స్థానికులు దేవరకొండ ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

నేడు డయల్ యువర్ డీఎం..

మిర్యాలగూడ టౌన్: డయల్ యువర్ డీఎం కార్యక్రమం గురువారం నిర్వహించనున్నట్లు డీఎం బొల్లెద్దు పాల్ అన్నారు. ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు 9959226308 నంబర్‌కు ప్రయాణికులు ఫోన్ చేసి తమ సలహాలు, సూచనలు ఇవ్వాలని సూచించారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

మాడుగులపల్లి: అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను బుధవారం పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నరేష్‌కుమార్ తెలిపారు. మాడుగులపల్లి మండలం ఆగామోత్కూర్ శివారులోని పాలేరు వాగు నుంచి తిప్పర్తికి అక్రమంగా ఇసుక తరలిస్తుండగా మార్గమధ్యలో పోలీసులు పట్టుకున్నారు. డ్రైవర్ సాయికుమార్‌పై కేసు నమోదు చేసి ట్రాక్టర్‌ను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

మూడు ఇసుక ట్రాక్టర్లు సీజ్..

మిర్యాలగూడ టౌన్: అక్రమంగా ఇసుక తరలిసున్న మూడు ట్రాక్టర్లను బుధవారం మిర్యాలగూడ మండలం ఆలగడప చెక్‌పోస్టు వద్ద పట్టుకొని సీజ్ చేసినట్లు రూరల్ ఎస్ఐ సతీష్‌వర్మ తెలిపారు. నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్నెకి చెందిన శాఖమూరి శ్రీకాంత్, నేరేడుచర్ల మండలం రామాపురానికి చెందిన సామ తేజ, పాలకీడు మండలం గుడుగుంట్లపాలెంకు చెందిన రాపోలు సైదులు, దిర్శించర్లకు చెందిన పంగ శ్రీను, మిర్యాలగూడ మండలం ఆలగడపకు చెందిన గుండ్ల రమేష్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.